క్లుప్తంగా

విద్యార్థుల హాజరుశాతం పెంచాలి



తరగతులను పరిశీలిస్తున్న డీఈవో

మంథనిరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. శనివారం మండలంలోని కన్నాల, నాగారం పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఏఐ, ఎల్‌ఐపీ, ఎఫ్‌ఎల్‌ఎన్ తరగతులు, క్లాస్ రూంలు, ఉపాధ్యాయుల బోధనా విధానం పరిశీలించారు. పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా నియమితులైన కన్నాల పాఠశాల ఉపాధ్యాయుడు కానుగంటి శ్రీనివాస్‌ను సన్మానించారు. ఎంఈవో లక్ష్మి, హెచ్‌ఎంలు హరిప్రసాద్, మధు, డీఆర్పీ రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోరింటాకు సంబరాలు



గోరింటాకు చూపెడుతున్న విద్యార్థులు

సుల్తానాబాద్: పట్టణంలోని శ్రీవాణి జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల్లో గోరింటాకు సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని గోరింటాకు పెట్టుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ శశాంక, ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోచమ్మ బోనాలకు ఏర్పాట్లు పూర్తి

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలో ఉన్న పోచమ్మ ఆలయం వద్ద మున్సిపల్ కార్మికులతో పరిసరాలను పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ రమేశ్ ఆదేశించారు. ఆలయం చుట్టుపక్కలా శనివారం ట్రాక్టర్‌తో చదును చేయించారు. ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించనున్నందున పట్టణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

ట్రినిటిలో ఫేర్‌వెల్ డే



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ (అటానమస్) కాలేజీలో శనివారం ఎంబీఏ విద్యార్థులు 2క25 పేరిట ఫేర్‌వెల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ప్రతిభా నైపుణ్యాలను పెంచుకుంటేనే పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు పొందుతారని అకడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేశన్ అన్నారు. ఎంబీఏ విద్యార్థులు మార్కెటింగ్ రంగంలో రాణిస్తూ ఇతరులకు ఉపాధి కల్పించేలా ఎదగాలన్నారు. ఏవో సురేశ్, హెచ్‌వోడీ ఆరిఫ్, రామ్మోహన్, అంబికా, రమేశ్, శ్రీలత, సాయి శ్రావణి, చొప్పరి వంశీ పాల్గొన్నారు.

25న పెద్దపల్లిలో మహాసభ

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని దివ్యాంగులు, ఆసరా ఫించన్‌దారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ 25న పెద్దపల్లిలో మహాసభ నిర్వహిస్తున్నామని జిల్లా ఇన్‌చార్జి వెంకటేశ్వర్‌రావు, కోఇన్‌చార్జి శంకర్ తెలిపారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లిలో శనివారం నిర్వహించిన సమావేశంలో దివ్యాంగులు, వృద్ధుల సమస్యలపై వారు మాట్లాడారు. ఈ సభకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతారని, అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నాయకులు పెర్క సంతోష్, రాజయ్య, సాగర్, విజయ్‌కుమార్, సదానందం, ప్రవీణ్, లక్ష్మయ్య, రామస్వామి, యాకుబ్, తిరుపతి, మల్లయ్య, ఓదమ్మ, సుగుణ, చంద్రమ్మ, రూతమ్మ, మల్లయ్య, సుశీల, శ్రీనివాస్, ప్రవీణ్, అరవింద, ఇజ్రాయిల్ మనోహర్ ఉన్నారు.

సామాజిక తనిఖీ అవగాహన సమావేశం

జూలపల్లి: ఉపాధిహామీలో భాగంగా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ అవగాహనతో నిర్వహించాలని ఎంపీడీవో పద్మజ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్, పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక త్వరలో నిర్వహించనున్నందున, నివేదికలు పూర్తి చేసి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎంపీవో అనిల్‌రెడ్డి, ఏపీవో సదానందం , ఆర్పీ దేవేందర్, డీఆర్పీలు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



పరిశుభ్రత.. జాడెక్కడ?

మంథనిరూరల్: పరిసరాల పరిశుభ్రత పాటించాలంటూ అధికారులు నిత్యం అవగాహన కల్పిస్తున్నారు. కానీ చిన్నారులు, విద్యార్థులు చదువుకునే పాఠశాల పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత నెలకొన్నా పట్టించుకోవడం లేదు. మంథని మండలం దుబ్బపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని భీంరావుపేట ప్రాథమిక పాఠశాలలోని నీటి కుళాయిల వద్ద నీళ్లు నిలిచాయి. మంథని మండలం మల్లారం అంగన్‌వాడీ కేంద్రం ఎదుట మురుగునీరు నిలిచి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి నిత్యం విద్యార్థులు, చిన్నారులు ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



వైద్య విద్యార్థుల ఎడ్యుకేషనల్ టూర్

రామగుండం: రామగుండం సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల 3వ సంవత్సరం వైద్య విద్యార్థులు శనివారం కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ డా.శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రాక్టికల్ ఫీల్డ్ విజిట్‌లో భాగంగా ముర్మూర్ గ్రామ శివారులోని మిషన్ భగీరథ నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని సందర్శించారు. భగీరథ ఈఈ పూర్ణచందర్, డీఈ కిరణ్‌కుమార్ నీటి శుద్ధీకరణపై అవగాహన కల్పించారు.



రోడ్డును కమ్మేస్తున్న చెట్లపొదలు

రామగుండం: పట్టణ సమీపంలోని లింగాపూర్ ఆదర్శ (మోడల్) విద్యాలయం రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు ఏపుగా పెరిగి రోడ్డును కమ్మేస్తున్నాయి. ఎదురుగా ఏదైనా భారీ వాహనం వచ్చే క్రమంలో ద్విచక్ర వాహనదారులు పక్కకు నిలిపే పరిస్థితి లేకుండా పోయింది. దీనిపై సంబంధిత పురపాలకశాఖ పారిశుధ్య సిబ్బంది స్పందించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను తొలగించాలని స్థానికుడు మాడిశెట్టి రవీందర్ కోరుతున్నాడు.

రాష్ట్రంలో కక్ష సాధింపు పాలన సాగుతోంది

గోదావరిఖని: కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో కక్ష సాధింపు పాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విమర్శించారు. ఆర్జీ–2 అధికారులకు శనివారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగివందన్నారు. టీబీజీకేఎస్ నాయకులను బదిలీ చేసి ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నారన్నారు. యూనియన్ వర్కింగ్ మాదాసు రామమూర్తి, నాయకులు బాలసాని కొమురయ్య బదిలీని వెంటనే నిలిపి వేయాలన్నారు. బదిలీ చేసిన రామమూర్తికి 13నెలలు, బాలస్వామి కొమురయ్యకు 8నెలల సర్వీస్ మాత్రమే ఉందన్నారు. ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్న సమయంలో బదిలీ చేయడం సరికాదన్నారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం నినాదంతో ముందుకెళ్తున్న సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యాన్ని పూర్తిగా నివారించాలన్నారు. తక్షణమే వారి బదిలీలను నిలిపివేయాలని కోరారు. నాయకులు అయిలి శ్రీనివాస్, ఎస్.మారుతి, ప్రభాకర్‌రెడ్డి, తిరుపతి ఉన్నారు.

ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో బోనాల వేడుకలు



ధర్మారం: బోనాలతో ఆదర్శ విద్యార్థులు



ముత్తారం కేజీబీవీలో..



సుల్తానాబాద్: బోనంతో నరేందర్‌రెడ్డి



పెద్దపల్లిరూరల్: బోనమెత్తిన బాలికలు

పెద్దపల్లిరూరల్/పాలకుర్తి/రామగిరి/సుల్తానాబాద్/యైటింక్లయిన్‌కాలనీ/ముత్తారం/ధర్మారం: పెద్దపల్లి జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శనివారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ వేషధారణల్లో విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.



రామగిరి: కృష్ణవేణి పాఠశాలలో..



మంథని: కాకతీయ పాఠశాలలో..



జ్యోతినగర్: విశ్వభారతి స్కూల్‌లో..



రామగిరి: ప్రగతి పాఠశాలలో..

సంక్షిప్త వార్తలు

• విజేతలకు బహుమతి ప్రదానం

మంథనిరూరల్: మండలంలోని ఆరెంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమత గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతి అందజేశారు. పోటీల్లో పి.అక్షిత ప్రథమ, ఎం.వైష్ణవి ద్వితీయ, డి.అక్షర తృతీయ స్థానంలో నిలిచారు. పాఠశాల హెచ్‌ఎం బి.శ్రీలత బహుమతి అందజేశారు. సమత గ్రంథాలయ నిర్వాహకురాలు ప్రమీల, టీచర్లు పాల్గొన్నారు.

• ఉపాధి పనుల పరిశీలన

ఓదెల: మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధిహామీ పనులను ఎంపీడీవో జి.తిరుపతి శనివారం పరిశీలించారు. గోపరపల్లె, కొలనూర్, నాంసానిపల్లె, తండా గ్రామాల్లో నర్సరీల్లోని మొక్కలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న కూలీలు చేస్తున్న పనులపై ఆరా తీశారు.

• టీబీరహిత పట్టణాలుగా తీర్చిదిద్దుదాం

సుల్తానాబాద్: టీబీ రహిత పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని గర్రెపల్లి పీహెచ్‌సీ హెచ్‌ఈవో అనుసోద్దిన్ కోరారు. పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని శనివారం వైద్య పరీక్షల కోసం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

• ఓదెల ఆర్‌ఐ బదిలీ

ఓదెల: తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే ఆర్‌ఐ మహేశ్‌ను పెద్దపల్లి కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. శనివారం ఆర్‌ఐని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు చంద్రమోహన్‌ను నియమించారు.

• గొడవ కేసులో మాజీ కౌన్సిలర్ అరెస్టు

పెద్దపల్లిరూరల్: పట్టణంలో ఇటీవల జరిగిన పెద్దమ్మతల్లి బోనాల జాతర ఉత్సవంలో ఇరువర్గాల మధ్య జరిగిన గొడవలో మాజీ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్‌ను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్‌ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.

• రైతులకు సరిపడా యూరియా నిల్వలు

పాలకుర్తి: మండల పరిధిలోని రైతులకు ప్రస్తుత వర్షాకాలం సీజన్‌కు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందొద్దని మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్ సూచించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గల ఫెర్టిలైజర్ షాపులను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా షాపుల్లో ఉన్న యూరియా నిల్వలను పరిశీలించారు.

• వైభవంగా శ్రీసంతోషిమాతా అర్ధ శతాబ్ది వేడుకలు

రామగుండం: పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయ సముదాయంలో ఉన్న శ్రీసంతోషిమాతా ఆలయ ప్రాంగణంలో అర్ధ శతాబ్ది వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేడుకలను ఎన్టీపీసీలోని లోకేష్ పెట్రోలియం ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారికి విశేష పూజలు చేయగా పలువురు మహిళలు అమ్మవారి పేరుతో ఉపవాస దీక్ష చేపట్టారు. ఆలయ పూజారి కమ్మల చంద్రశేఖరశర్మ ప్రత్యేక పూజలతో పాటు హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కోలాహలం శ్రీనివాసరావు, తాటిపెల్లి శివప్రసాద్, జాగటి శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు.

• సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా సూర్య

కోల్‌సిటీ: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా గోదావారిఖనికి చెందిన మార్కపురి సూర్య ఎన్నికయ్యారు. 17న జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఐ జిల్లా నాలుగో మహాసభలో సూర్యను ఎన్నుకున్నారు.

• అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి

జ్యోతినగర్: రామగుండం మండలంలోని అర్హులైన పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా దినేశ్, శ్రీకాంత్ తహసీల్దార్ ఈశ్వర్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు.

• భార్యపై హత్యాయత్నం

గోదావరిఖని: స్థానిక ఎల్‌బీనగర్‌కు చెందిన జటోత శాంతిపై భర్త సర్వేశ్ హత్యాయత్నం చేసినట్లు వన్‌టౌన్ ఎస్సై రమేశ్ తెలిపారు. సర్వేశ్‌కు వేరే స్త్రీతో అక్రమ సంబంధం విషయంలో గొడవ కారణంగా తన భార్యను చంపాలనే ఉద్దేశంతో తలను గోడకు బలంగా కొట్టగా తీవ్రగాయాలయ్యాయి. శాంతి ఫిర్యాదు మేరకు సర్వేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు 40మంది ఎంపిక



పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండంలో శనివారం జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. టీటీఎస్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమ్ము గట్టయ్య ఎంపిక పోటీలను ప్రారంభించారు. పోటీల్లో అండర్–14, 16, 18, 20 బాలబాలికలు, మహిళలు, పురుషులు జిల్లా నలుమూలల నుంచి 300 మంది అథ్లెట్స్ పాల్గొన్నారు. వరంగల్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు 40 మందిని ఎంపిక చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు సుదేష్, ప్రణయ్, దుర్గాప్రసాద్, జావీద్, రమేశ్, కృష్ణమూర్తి, మౌనిక, అజయ్, రాజేందర్ పాల్గొన్నారు.

మురుగునీటి తొలగింపు



మురుగునీరు తొలగిస్తున్న కార్మికుడు

సాక్షి ఎఫెక్ట్..

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లిలో సీసీరోడ్డుపై డ్రైనేజీ లేక నీరు నిలిచిపోయింది. మురుగునీరు నిలుస్తోందని 'సాక్షి'లో కథనం ప్రచురితం కావడంతో కార్యదర్శి స్పందించారు. పంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించారు. దీంతో కాలనీవాసులు 'సాక్షి'కి కతజ్ఞతలు తెలిపారు.

నిధులు కేటాయించాలి

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్: జిల్లా లైబ్రరీలో మౌలిక వసతులకు నిధులు కేటాయించాలని మంత్రి శ్రీధర్‌బాబును శనివారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అహ్మద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ వినతిపత్రం అందజేశారు. జిల్లాకు రూ.25 కోట్లు కేటాయించాలని, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉండేందుకు ప్రతీ లైబ్రరీకి హైస్పీడ్ వైఫై కనెక్షన్, డిజిటల్ క్లాస్ రూమ్స్, రీడింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, జిల్లావ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

నేడు జిల్లాస్థాయి చదరంగం పోటీలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పట్టణం అమర్‌నగర్‌లోని గాయత్రీ విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం జిల్లాస్థాయి చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు గడ్డాల శ్రీనివాస్, భాను విజయానంద్ తెలిపారు. ఉదయం 9గంటలకు గాయత్రీ విద్యానికేతన్‌లో క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 95153 42207 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

పెద్దపల్లిరూరల్: సైబర్‌నేరగాళ్ల చేతిలో మోసపోయామని గ్రహిస్తే వెంటనే 1930కు సమాచారం అందించాలని షీటీం సభ్యురాలు స్నేహలత అన్నారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో శనివారం నోబెల్ హైస్కూల్ విద్యార్థులకు షీటీం సభ్యులు అవగాహన కల్పించారు. మహిళలు, యువతులు వేధింపులకు గురైతే 63039 23700 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

ఉద్యోగ విధుల్లో బదిలీలు తప్పనిసరి



సన్మానిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

రామగిరి: ఉద్యోగ విధుల్లో బదిలీలు తప్పనిసరి అని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి అన్నారు. ఆర్జీ–3 డీపీఎంగా విధులు నిర్వహిస్తూ ఎస్టీపీపీకి బదిలీపై వెళ్తున్న గుర్రం శ్రీహరిని శనివారం జీఎం కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీనివాస్ యాదవ్, పిట్ సెక్రటరీ వెంకటస్వామి, తోట రవికుమార్, జీఎం కమిటీ సభ్యులు మల్లిక, సెక్రటరీలు జ్యోతి, లావణ్య పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియా డీపీఎంగా విధులు నిర్వహిస్తూ జైపూర్ ఎస్టీపీపీ విజిలెన్స్ విభాగానికి బదిలీపై వెళ్తున్న గుర్రం శ్రీహరిని జీఎం కార్యాలయంలో శనివారం ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు, అధికారులు సన్మానించారు. ఏరియాలో విధేయతతో, అంకితభావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఎస్‌వోటూ జీఎం బండి సత్యనారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో..

ఆర్జీ–3, ఏపీఏ ఏరియా సింగరేణి గౌడ సంఘం ఆధ్వర్యంలో డీపీఎం గుర్రం శ్రీహరిని శనివారం జీఎం కార్యాలయంలో సన్మానించారు. కోల శ్రీనివాస్‌గౌడ్, సునీల్ ప్రసాద్‌గౌడ్, పొన్నం సదయ్యగౌడ్, పీ.వీ.గౌడ్ పాల్గొన్నారు.

నిరాశ్రయులను నైట్‌షెల్టర్‌కు తరలించండి



వివరాలు తెలుసుకుంటున్న డిప్యూటీ కమిషనర్

కోల్‌సిటీ: నగరంలో అక్కడక్కడా ఉన్న నిరాశ్రయులు, యాచకులను గుర్తించి నైట్‌షెల్టర్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని మెప్మా సిబ్బందిని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి ఆదేశించారు. 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం డిప్యూటీ కమిషనర్ పలు డివిజన్లలో పర్యటించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న నిరాశ్రయులను చూసిన డిప్యూటీ కమిషనర్, వెంటనే వాళ్ల వివరాలు సేకరించారు. వారందరినీ నైట్‌షెల్టర్లకు వెళ్లాలని సూచించారు. స్థానిక ఎల్బీనగర్‌లో స్వశక్తి మహిళలు తయారు చేసి ప్రదర్శనకు ఉంచిన వేస్ట్ టు ఆర్ట్ వస్తువులను పరిశీలించారు. స్థానిక దుర్గానగర్ అమృత్ పార్క్‌ను సందర్శించి, సిబ్బందితో పార్కు ఆవరణంతా శుభ్రం చేయించారు. జనగామలో పరిసరాల పరిశుభ్రత, తడి, పొడి చెత్త వేరు చేయడంపై స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, మెప్మా టీఎంసీ మౌనిక, సీఓ శ్వేత, శమంత, ఊర్మిళ, ప్రియదర్శిని, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, వార్డు అధికారులు పాల్గొన్నారు.

మైనింగ్ అధికారుల బదిలీ

గోదావరిఖని: సింగరేణి వ్యాప్తంగా 15మంది మైనింగ్ అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం శనివారం ఆదేశాలు జారీ చేసింది. బెల్లంపల్లి ఏరియాలో పనిచేస్తున్న ఎస్.ఉమాకాంత్ గోలేటి ప్రాజెక్టు అధికారిగా, ఆర్జీవన్ వీటీసీలో పనిచేస్తున్న ఎస్.డీనీల్‌కుమార్‌ను ఇదే ఏరియాలో ఎస్‌ఓటూ జీఎంగా, గోలేటి ఓసీపీలో డీవైజీఎంగా పనిచేస్తున్న బి.కృష్ణప్రసాద్ భూపాల్‌పల్లి ఏరియా క్వాలిటీ, కార్పొరేట్ ఎన్విరాన్ మెంట్‌సెల్ డీవైజీఎం బొల్లం శ్రీనివాస్‌ను డిప్యూటేషన్‌పై సీడీఎస్ సెక్షన్‌కు బదిలీ చేశారు. నైనీలో డీవైజీఎంగా పనిచేస్తున్న బ్రజేష్‌కుమార్ ఇదే ఏరియాలో ఎస్‌ఓటూ జీఎం, జైపూర్ ఎస్టీపీపీలో పనిచేస్తున్న లక్ష్మణ్‌ను డైరెక్టర్ పీపీ అధికారి, డైరెక్టర్‌పీపీ ఆఫీస్‌లో పనిచేస్తున్న డీవైజీఎం రాంబరోస్‌మహతోను పీవీకే–5 ఏవోగా, ఆర్కేన్యూటెక్ డీవైజీఎంగా పనిచేస్తున్న ఎనగందుల స్వామిరాజును ఎస్టీపీపీ జైపూర్, నైనీ ఏరియా ఎస్‌ఓఎం అజయ్‌కుమార్‌ను నైనీ మేనేజర్‌గా, శ్రీరాంపూర్ అడిషనల్ మేనేజర్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌ను ఆర్అండ్‌డీ రామగుండం రీజియన్‌కు, బెల్లంపల్లి ఏరియా క్వాలిటీ అడిషనల్ మేనేజర్ కుమారస్వామిని కేటీకే ఓసీ–3కి, కేటీకే ఎస్‌ఈగా పనిచేస్తున్న ఎం.కోటేశ్వర్‌రావును వీకేఓసీపీకి, ఓసీపీ–2 డీవైఎస్‌ఈ టి.కుమారస్వామిని ఆర్జీవన్ వీటీసీకి, కేకే–5 డీవైఎస్‌ఈగా పనిచేస్తున్న దాసరి శ్రీధర్‌ను బెల్లంపల్లి ఎస్అండ్‌పీకి, ఆర్జీ–2 ఏరియా వకీల్‌పల్లిలో పనిచేస్తున్న టి.అజయ్‌కుమార్‌ను జేవీఆర్ ఓసీపీకి బదిలీ చేశారు.

నార్మల్ డెలివరీలో కవలల జననం



సుల్తానాబాద్: సుల్తానాబాద్‌కు చెందిన కల్వల యశోద స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కవలలకు జన్మనిచ్చింది. శుక్రవారం రాత్రి యశోదను అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఈక్రమంలో డాక్టర్ రమాదేవి నార్మల్ డెలివరీ చేయగా ఇద్దరు మగపిల్లలు జన్మించారు. తల్లీపిల్లలు క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి


జూలపల్లి: స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ సూచించారు. మండలంలోని కోనరావుపేటలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఆలకొండ అనంతరెడ్డి, భూస మల్లయ్య, ఆశాడపు శ్రీనివాస్, సంపత్‌రెడ్డి, చంద్రయ్య, మల్లేశం, రాజేశ్, స్వామి, సరేశ్, రవి, గట్టు, రాకేశ్, విష్ణు, మల్లేశ్, సంతు పాల్గొన్నారు.

అక్రమ బదిలీలను నిలిపివేయాలి

గోదావరిఖని: టీబీజీకేఎస్ నాయకుల అక్రమ బదిలీలను వెంటనే నిలిపివేయాలని ఆయూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు మాదాసు రామమూర్తి, జావిద్‌పాషా, బాలసాని కొమురయ్యను చేసిన బదిలీని వెంటనే రద్దు చేయాలన్నారు. రాజకీయ ప్రోద్బలంతో బదిలీలు జరిగాయని, బదిలీ నిలిపివేయకుంటే అన్ని యూనియన్లతో కలిసి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. నూనె కొమురయ్య, పర్లపల్లి రవితో పటు తదితరులు పాల్గొన్నారు.

'పార్కింగ్ చేస్తే.. గాలి తీయబడును'

సాక్షి ఎఫెక్ట్..



కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ పీహెచ్‌సీలో పార్కింగ్ చేసిన ప్రయివేటు వాహనాలను తొలగించారు. ఈ నెల 17న 'సాక్షి'లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణం ప్రయివేటు వాహనాలకు పార్కింగ్‌గా మారిందని, 108 వాహనానికి ఇబ్బంది కలుగుతోందని కథనం ప్రచురితమైంది. స్పందించిన పీహెచ్‌సీ సిబ్బంది పార్కింగ్ చేసిన ప్రయివేటు వాహనాలను తొలగించారు. గేటు ఎదుట పీహెచ్‌సీ ఆవరణలో ప్రయివేటు వాహనాలు నిలిపితే గాలి తీయబడును అనే బోర్డు ఏర్పాటు చేశారు. 108 సిబ్బంది 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.